

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

వసంతాల తెలుగుదేశం

Voice of the leader

నా సొంత నియోజకవర్గానికి నేను రాకుండా అంక్షలు పెడుతున్నారు. నా ప్రజల్ని నేను కలిసి మాట్లాడకూడదా? ఏ చట్టం కింద నా రోడ్‌షోను ఆపుతున్నారు.



వాతావరణం

30° ↓24°-32° గాలిలో తేమ 86%

పొడిగానే ఉంటుంది

| శుక్ర | శని | ఆది |
|---|---|---|
| 32° | 33° | 33° |

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# హక్కుల హననం

## కుప్పంలో పెల్లుబికిన ప్రజాగ్రహం

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం పట్టపగలే అపహాస్యానికి గురయింది. తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం ప్రభుత్వ ఆంక్షల చట్రంలో చిక్కుకున్నది. అక్కడి టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలపై పోలీసు దమనకాండ యధేచ్ఛగా సాగింది. ఈ సంఘటనలో పలువురు మహిళలు స్పృహ తప్పి పడిపోయారు మరికొందరికి గాయాలయ్యాయి. ఆడా, మగా, చిన్నా పెద్దా విచక్షణ లేకుండా పోలీసులు లాఠీలు ఝుళిపించారు. ఇంతకీ వారు చేసిన నేరం ఏమిటి? తాను ఓట్లేసి గెలిపించుకున్న తమ ప్రతినిధిని చూసేందుకు వారు వెళుతుండటమే. వారేమి అసాంఘిక శక్తులు కారు. రెక్కాడితే గానీ డొక్కాడని కష్టజీవులు. తమ కష్టాలుతీర్చే రక్షకుడు వస్తున్నాడని తెలిసి, ఇంటిల్లిపాదీ ఎదురేగి స్వాగతం చెప్పటానికి బయలుదేరిన ఆ బడుగు జీవులు లాఠీ దెబ్బలకు విలవిలలాడారు. ఆ అభాగ్యుల ఆర్తనాదాలతో ఆంధ్ర - కర్ణాటక సరిహద్దు ప్రాంతం మార్మోగింది. సరిహద్దు ప్రాంతమైన నీలగిరిపల్లి వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకున్నది. కుప్పంలో చంద్రబాబు పర్యటనకు సంబంధించి టిడిపి ముందుగానే షెడ్యూల్ విడుదల చేసింది. అప్పటినుంచి దానిని అడ్డుకునేందుకు వైసీపీ పెద్దలు పావులు కదిపారు. తమ ప్రభుత్వ అధీనంలోని పోలీసు యంత్రాంగాన్ని యధేచ్ఛగా దుర్వినియోగపరిచారు. అందుకు తగినట్టుగానే పోలీసులు మరింత రెచ్చిపోయారు. చంద్రబాబు వినియోగించే ప్రచారరథం, సౌండ్ బాక్సులు అమర్చిన వాహనాలను తమ అధీనంలోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఆ వాహనాలలో వున్న సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారు. రచ్చబండ వేదికను తొలగించారు. చంద్రబాబును కలిసేందుకు వెళ్తున్న వారిని ఎక్కడికక్కడ బ్యారికేడ్‌లు నిర్మించి పోలీసులు అడ్డుకున్నారు. విచక్షణారహితంగా లాఠీలు ఝుళిపించారు. అయినా పట్టువదలకుండా పోలీసు వలయాలను ఛేదించుకొని ముందుకు సాగారు. తీవ్ర ఉద్రిక్తతల మధ్య చంద్రబాబు పర్యటన ప్రారంభమయింది.

“ కుప్పం నియోజకవర్గంలో పట్టపగలే ప్రజాహక్కుల హననం జరిగింది. పోలీసు లాఠీ విచక్షణ కోల్పోయి చెలరేగిపోయింది. పోలీసుల చర్య వారిలో మరింత కసిని పెంచింది. పెల్లుబికిన ప్రజాగ్రహం ముందు పోలీసుల ఆంక్షలు విచ్ఛిన్నమయ్యాయి.

LISTEN WATCH

అభిప్రాయం

ప్రభుత్వం తాజాగా జారీ చేసిన జీవో చంద్రబాబు సభలను అడ్డుకోవడానికేనా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 92% | 4% | 4% |

రేపటి ప్రశ్న : చంద్రబాబు సభలకు వస్తున్న స్పందన వైసిపిలో వణుకు పుట్టిస్తుందా?

కొత్త సొబగులతో చైతన్యరథం

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబో తోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

### చైతన్య దీపిక




అసలు మన " ప్రజాస్వామ్య రాష్ట్రంలో " ఉన్నామా అని డౌటొస్తుందిరా అబ్బాయ్!

## రాజకీయాలంటే పిల్లచేష్టలా: చంద్రబాబు

రాజకీయాలంటే పిల్లచేష్టలు కాదు. జగన్ కంటే బ్రిటిష్ వారే నయం. గాంధీజీని ఉద్యమాలు చేయనిచ్చారు అని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు తలపెట్టిన కుప్పం పర్యటనను బుధవారం పోలీసులు అడ్డుకున్న నేపధ్యంలో అక్కడే మీడియాతో మాట్లాడారు. రోడ్ షోకు అనుమతి ఇవ్వకపోవటంతో చంద్రబాబు పాదయాత్రగా గ్రామాలలో పర్యటిస్తున్నారు. కుప్పంలో 7సార్లు గెలిచిన తాను ఏనాడూ చట్టవిరుద్ధమైన పనులు చేయలేదన్నారు. ఏ చట్టం క్రింద తన రోడ్ షోను నిలుపుదల చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. చీకటి జీవోలతో ఎమర్జెన్సీ తెచ్చి నియంత కావాలని అనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. తన రాజకీయ జీవితంలో ఈ విధమైన సైకో సిఎం ను తొలిసారి చూస్తున్నానన్నారు.

రాష్ట్రీయం పేజీ 7



జగన్‌పాలనకు అంతిమ ఘడియలు: అచ్చెన్న

ప్రజావాణి పేజీ 9



హిట్లర్, తుగ్లక్‌లకు ప్రతిరూపం జగన్: యనమల

చైతన్యరథం పేజీ 14



కుప్పంలో కుప్పిగంతులు చెల్లవు : లోకేష్

ప్రత్యేకం పేజీలు 15,16



ఏయ్ జిడ్డా! ఇది చంద్రబాబు అడ్డా!

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



అలవిగాని హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్
నిబంధనల పేరుతో సంక్షేమ పథకాలకు కోత పెడుతున్నారు.
నిత్యావసరాల ధరలపై అదుపులేకుండా పోయింది.

- గుండా లక్ష్మీదేవి, మాజీ ఎమ్మెల్యే, శ్రీకాకుళం

ఆలోచించండి

విజ్ఞప్తి

## వచ్చే ఎన్నికల్లో వైసిపిని ఇంటికి పంపాలి

అల్లూరి జిల్లా, జి. కె. వీధి మండలం, దారకొండ పంచాయితీలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి చేపట్టారు. వైసిపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు, కక్షపూరిత పాలన గురించి ప్రజలకు తెలియజేస్తు వచ్చే ఎన్నికలలో వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని ప్రజలను కోరారు. పార్టీ మండల అధ్యక్షులు ముక్కలి రమేష్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇదేం పాలన

## సామాజిక పింఛన్లు తొలగించడం దారుణం

చిన్న చిన్న కారణాలతో పేదల సంక్షేమ పథకాలను తొలగించడం తగదని నెల్లిమర్ల నగరపంచాయతీ టిడిపి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి జరజాపు పేటలో 18, 19 వార్డుల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. అర్హుల సామాజిక పింఛన్లు తొలగిస్తున్నట్లు లబ్ధిదారులకు నోటీసులు జారీచేయడం దారుణమన్నారు.

సూచన

## టిడిపి నాయకులు సైనికుల్లా పనిచేయాలి

నాయకులు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావు సూచించారు. శ్రీకాకుళంలో నెల్లిమర్ల నియోజకవర్గ నాయకులు కళావెంకటరావుని మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి వచ్చే ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. టిడిపి జిల్లా నాయకులు సువ్వాడ రవిశేఖర్, లెంక అప్పల నాయుడు, కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ పాల్గొన్నారు.



# తొక్కిసలాట ఘటనలపై అనుమానం

- పోలీసులు ఎందుకు విఫలమయ్యారు
- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్

అప్పుల రాష్ట్రాన్ని గట్టెంక్కించాలంటే మళ్లీ చంద్ర బాబే రావాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్ పేర్కొన్నారు. విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులో మాట్లాడారు. కందుకూరు, గుంటూరు ఘటనల్లో తమకు అనుమానాలున్నాయని నజీర్ పేర్కొన్నారు. రెండు ఘటనల్లో పోలీసులు విఫలమయ్యారని, ఎప్పుడూ జరగని ఘటనలు ఇప్పుడే ఎందుకు జరుగుతున్నాయని ప్రశ్నించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం కనీసం సానుభూతి కూడా చూపలేదన్నారు. సభలు, రోడ్‌షోలు రాజ్యాంగం ఇచ్చిన హక్కు అనీ, తమ నాయకుడిని ప్రజల్లోకి వెళ్లనీయకుండా చేయాలని చూస్తారా? అని ప్రశ్నించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వైసిపికి బుద్ధి చెప్పేరోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. రాజమండ్రి సభలో జగన్ ప్రసంగం మొదలుపెట్టగానే జనం జారుకుంటున్నారని, వృద్ధులకు రూ.3వేలు పెన్షన్ ఇస్తానని చెప్పి, ఉన్న పెన్షన్‌లు తొలగిస్తారా అని నిలదీశారు. పింఛను సగటు పేదవాడికి ఆసరా అవుతుందని. రూ.75 ఉండే పింఛను రూ.200 చేయగా, రూ.2వేలు చేసిన ఘనత చంద్రబాబుదన్నారు.

# ఎస్సీలకు ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీ ఎత్తివేడం దారుణం

పెందుర్తి నియోజకవర్గపరిధిలోని 79వ వార్డు లంకెలపాలెం, ఎస్సీ కాలనీ, గొడ్డుపేటలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి వారి సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా మురికి నీటి సమస్య ఉందని సరైన కాలువలు లేవని, అలాగే ఎస్సీ వారికి ఇచ్చే కరెంటు సబ్సిడీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎత్తివేశారని పెరిగిన కరెంటు బిల్లులు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. బూత్ కన్వీనర్స్, గుర్రం అప్పారావు, గుర్రం రాజు, యూనిట్ ఇంచార్జ్ ఎర్ర కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పద్ధతి కాదు

### కరెంట్ బిల్లులు కట్టాలంటే ఎలా?

ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తమకు 200 యూనిట్ల వరకు ఫ్రీ అని చెప్పిన సీఎం జగన్ ఇప్పుడు వేలల్లో కరెంట్ బిల్లు కట్టమని డిమాండ్ చేస్తున్నారని, వారు కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇది దుర్మార్గమని పేర్కొన్నారు.



## ఉక్కును అమ్మే హక్కు కేంద్రానికి ఎవరు ఇచ్చారు? కసిపల్లి

విశాఖ ఉక్కును అమ్మే హక్కు కేంద్రానికి ఎవరిచ్చారని విశాఖ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు నిలదీశారు. అగనంపూడిలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన 48 గంటల నిరాహారదీక్ష శిబిరాన్ని బుధవారం సందర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తీరు ఉట్టికి ఎగర లేనమ్మా నింగికి ఎగిరిందంట అన్న సామెతను తలపిస్తోందన్నారు. విశాఖ ఉక్కుకే దిక్కు లేదు కానీ కడప స్టీల్ ప్లాంట్‌ని మాత్రం కట్టిస్తానని సీఎం చెప్పడం నమ్మశక్యంగా లేదన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న నిర్వాసితుల పోరాటం విశాఖ ఉక్కు కంటే బలంగా ఉండాలని అప్పుడే మన నిర్వాసితులకు హక్కులు సాధించుకోగలమని పేర్కొన్నారు. గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రాణాలు పణంగా పెట్టి ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహారదీక్షతో పాటు పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. కార్మికులకు టిడిపి ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.



LISTEN

పాడేరు మండలం ఇరడపల్లి పంచాయతీ రాయిగడ్డ బడిమెల పంచాయతీ చాకిపుట్టు గ్రామాల్లో జరిగిన ఇదే ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న పాడేరు ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి, ఇతర నాయకులు

చైతన్యరథం
https://www.telugudesam.org/



రాష్ట్రంలో రోడ్‌షోలపై ప్రభుత్వం ఆంక్షలు విధించడం విచిత్రంగా ఉంది. ఇది చూస్తుంటే రాష్ట్రంలో ఎమెర్జెన్సీ విధిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది.
–నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు

## సంక్షిప్తం

ఆవేదన

### చీకటి జీవోలను రద్దు చేయాలి: ఆరిమిల్లి రాధాకృష్ణ

రోడ్ షోలు, బహిరంగ సభలు నిర్వహించకూడదని ప్రభుత్వం విడుదల చేసిన చీకటి జీవోను వెంటనే రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి డిమాండ్ చేశారు. రాధాకృష్ణ నియోజక వర్గంలో ఇరగవరం మండలం కంతేరు గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్తూ ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. వైసిపి ప్రభుత్వం అధి కార లోకి వచ్చాక ఎటువంటి అభివృద్ధి జరగలేదని అన్నారు.

బుద్ధి చెబుదాం

### వైసిపికి చరమ గీతం పాడాలి: ఎమ్మెల్యే మంతెన

వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. ఉండిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్య లపై అభిప్రాయ సేకరణ నిర్వహి ంచారు. మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమ న్నారు. ధరలను అదుపు చేయ డంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని, అది కాకుండా ప్రభుత్వం పన్నుల భారం మోపిం దన్నారు. వైసీపీ ప్రభుత్వానికి చరమ గీతం పాడాలన్నారు.

శుభాకాంక్షలు

### ఘనంగా చింతమనేని జన్మదిన వేడుకలు

రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుండిమెడ మారుతి ప్రసాద్ అన్నారు. పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా వద్ద గ్రామ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, టిడిపిని గెలిపించు కోవాలని ఆకాంక్షించారు.

# రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం విజయం ఖాయం: వనమాడి

-ప్రభుత్వ పాలనపై ప్రజలు అసహనం
-జగన్ నిర్ణయాలపై ఆగ్రహం

వైసీపీ ప్రభుత్వంపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా వ్యతిరేకత రోజు రోజుకు పెరిగిపోతోంది. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండ బాబు అన్నారు. "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా స్థానిక 18వ డివిజన్లో పర్యటించి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతి రేక విధానాలను ప్రజలకు వివరిం చారు. జగన్ ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయంపై అన్ని వర్గాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు.



LISTEN

కాకినాడలో ఇదేం ఖర్మం రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, మల్లిపూడి వీరు, డివిజన్ నాయకులు బొడ్డు శివాజీ, మామిడి శ్రీను, మల్లాడి నాగరాజు, పీతాని నాగేశ్వరరావు, మల్లాడి ప్రసాద్ తదితరులు.

## రైతుకు తీరని ధాన్యం కష్టాలు డబ్బులు ఎప్పుడు ఇస్తారో తెలియదు

భీమవరం నియోజకవర్గంలోని రైతుల కష్టాలను రాష్ట్ర టీడిపి కార్యదర్శి చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం అరువు ఇచ్చి డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. ఏ మిల్లులోకి తోలాలో తెలియని అయోమయం. ఎరువులు, పురుగు మందులు మాత్రం డబ్బులు ఇచ్చి కొనుక్కో వాలి. ఈ ప్రభుత్వ చర్యల వలన రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని నాగేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో రైతులు మల్లుల శ్రీధర్, తోట నారాయణ మూర్తి, లక్ష్మీపతి రాజు తదితరులు.

ప్రశ్నించొద్దు

### రాష్ట్రంలో అరాచక పాలన

రాష్ట్రంలో అరాచకపాలన సాగుతుందని ప్రశ్నించే వారిపై దాడులకు దిగడం పరిపాటిగా మారిందని ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వరుపుల రాజా విమర్శించారు. రాజమండ్రిలో వైసీపీ దాడికి గురైన మహాసేన రాజేషను రాజా కలిసి పరామర్శిం చారు.

భరోసా

### కార్యకర్తలకు టిడిపి అండగా ఉంటుంది: ముల్లిశెట్టి

దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదిన వేడుకలను పలు గ్రామాల్లో టిడిపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కొండపల్లి, బంజరగూడెం గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు ముల్లిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కొండపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త గీగా దుర్గారావు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 20 వేలు పార్టీ మండల అధ్యక్షుడు ముల్లిశెట్టి నాగేశ్వ రరావు అందజేశారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుం దని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వెంకటరామారావు, భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.



LISTEN

భీమవరం ప్రాంతంలో రైతుల కష్టాలను తెలుసు కుంటున్న రాష్ట్ర టిడిపి కార్యదర్శి చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, పార్టీ కార్యకర్తలు, నాయకులు

చైతన్యరథం

https://www.telugudesam.org/



అభివృద్ధి గురించి ఈ ప్రభుత్వం ఎప్పుడో మరిచిపోయింది. అవినీతిలో మునిగి తేలుతోంది. ప్రజల కష్టాలు తీర్చడానికి మళ్లీ చంద్రబాబు అధికారంలోకి రావాలి.

– జలీల్‌ఖాన్, మాజీ ఎమ్మెల్యే

## సంక్షిప్తం

ప్రమాణం

### టీడీపి అంగన్‌వాడీ, డ్వాక్రా కమిటీల ప్రమాణస్వీకారం

టీడీపి అనుబంధ మచిలీపట్నం పార్లమెంట్ అంగన్‌వాడీ, డ్వాక్రా మహిళా కమిటీ ప్రమాణ స్వీకారం బుధవారం జరిగింది. బందరులోని టీడిపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల జగన్నాథరావు, రాష్ట్ర అంగన్‌వాడీ, డ్వాక్రా మహిళా విభాగ అధ్యక్షురాలు ఆచంట సునీత, మున్సిపల్ మాజీ చైర్మన్ బాబాప్రసాద్ పాల్గొన్నారు.

ప్రచారం

### చంద్రబాబు వస్తేనే మళ్లీ రాష్ట్రాభివృద్ధి సాధ్యం: టీడీపి

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, ప్రతి ఒక్కరూ టీడీపికి మద్దతు పలకాలని పలువురు టీడీపీ నాయకులు ప్రజలను కోరారు. వినుకొండ నియోజకవర్గంలోని నూజెండ్ల మండలం పమిడిపాడులో బుధవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' నిర్వహించారు. టీడీపి మండల అధ్యక్షుడు మీసాల మురళీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.

పోరాటం

### మైలవరంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.. కార్యక్రమంలో భాగంగా బుధవారం మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మైలవరం నియోజకవర్గంలోని జి.కొండూరు మండలం పినపాక గ్రామంలో పర్యటించారు. ప్రజల వద్దకు వెళ్లి జగన్ పాలనలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగన్ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకుని సంతకాలు తీసుకున్నారు. కరపత్రాలు పంపిణీ చేశారు.

# టిడిపి సభలకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే అధికార పార్టీ అక్కసు

ఆగ్రహం

టిడిపిపై అభిమానంతో జనాలు బహిరంగ సభలకు ఉత్సాహంగా, స్వచ్ఛందంగా తరలివస్తున్నారని, రోడ్ షోలను విజయవంతం చేస్తున్నారని, కానీ, వైసిపి నాయకులు ఎక్కడ సభలు ఏర్పాటుచేసినా డ్వాక్రా మహిళలను, అంగన్‌వాడీ కార్యకర్తలను, యానిమేటర్లను, ఆశ వర్కర్లను వలంటీర్లతో బలవంతంగా తీసుకొస్తున్నారని, అయినప్పటికీ నాయకులు ప్రసంగించేలోపే వెళ్లిపోతున్నారని టిడిపి కడప జిల్లా ఉపాధ్యక్షుడు అంకిరెడ్డి అన్నారు. కమలాపురంలోని టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అంకిరెడ్డి మాట్లాడుతూ యువనేత నారా లోకేశ్ పాదయాత్ర తలపెట్టడం కారణంగా వైసిపి నాయకుల్లో భయం పట్టుకుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వైఎస్ వేల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తే, పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగనీయకుండా చూసుకున్నారని, నాటి గౌరవ మర్యాదలు నేడు ఏమయ్యాయన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కి పరిపాలన సాగించాలని నేట ప్రభుత్వం చూస్తోందని, మంచి పద్ధతి కాదని హితవు పలికారు.

ఆవేదన

### జీవో నెంబర్ 1ను రద్దు చేయాలి

తక్షణమే జీవో నెంబర్ 1ను రద్దుచేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, జీవో నెంబర్ 1 మానవ వాదులైన ప్రతి ఒక్కరూ ఖండించి ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తమ వంతు కృషి చేయాలని అంకిరెడ్డి పేర్కొన్నారు.



LISTEN

పెనుగంచిప్రోలు మండలం, లింగగూడెం పంచాయతీలోని తోటచర్లలో పర్యటించి స్థానికులతో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టిడిపి జగ్గయ్యపేట ఇన్‌చార్జి శ్రీరాం తాతయ్య



LISTEN

నరసరావుపేట మండలంలోని లలితాదేవి కాలనీలో బుధవారం జరిగిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో స్థానికుల సమస్యలు రాసుకుంటున్న టిడిపి ఇన్‌చార్జి అరవిందబాబు

మండిపాటు

### గురజాలలో వైసిపి అరాచకాలపై కరపత్రాల పంపిణీ

గురజాల నియోజకవర్గంలో వైసిపి నాయకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై టిడిపి నాయకులు మండిపడ్డారు. 'ఇదేం ఖర్మ గురజాలకు..' అనే వినాదంతో దాచేపల్లి టౌన్‌లోని 1, 4 వార్డుల్లో బుధవారం పర్యటించారు. తొమ్మిది మంది టిడిపి నాయకులను హత్య చేయడం, వైసిపి అక్రమ క్వారీలో పడి ఎనిమిది మంది చిన్నారులు మృతిచెందడం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీ, మైనారిటీలపై దాడులు, మహిళలపై అత్యాచారాలు, వృద్ధ దంపతులపై హత్యాయత్నం, తొమ్మిదో తరగతి విద్యార్థిపై అక్రమ కేసు, టిడిపి సానుభూతిపరుల ఆస్తులను ధ్వంసం చేయడం, ఇంటికి నిప్పంటించి టిడిపి కార్యకర్త కుటుంబాన్ని సజీవ దహనం చేయాలని చూడటం, ముస్లిం సోదరుడ్ని నేషనల్ హైవేపై కొట్టడం, బ్యానర్లు చింపారనే నెపంతో ముక్కు పచ్చలారని చిన్నారులను రోజంతా పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టడం, వడ్డెర కార్మికులు కూలి డబ్బులు అడిగారని కత్తులతో పొడిచి పైశాచికంగా ప్రవర్తించడం, 40 మంది కాళ్లు, చేతులు విరగ్గొట్టడం వంటి అనేక అక్రమాలపై కరపత్రాలు ముద్రించి స్థానికులకు పంచిపెట్టారు. గురజాల నియోజకవర్గంలో ఇలాంటి అనేక సమస్యలతో కూడిన కరపత్రాలను గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పంచిపెట్టారు.

# దక్షిణ కోస్తా

చైతన్యరథం
https://www.telugudesam.org/



"ప్రతిపక్షాల రోడ్ షోలు, ర్యాలీల నియంత్రణకు ప్రభుత్వం ఓ పనికిమాలిన జీవో విడుదల చేసింది. అధికార పార్టీ బహిరంగ సభలు పెట్టాలి కానీ ప్రతిపక్షాలు పెట్టకూడదా?

- విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సంతనూతలపాడు

స్పందించండి

మోక్షం ఎప్పుడు

## బకింగ్‌హామ్ కెనాల్ వద్ద టిడిపి నిరసన

ఒంగోలు నియోజకవర్గం కొత్తపట్నం మండలంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. కొత్తపట్నం పంచాయతీలో గత టిడిపి ప్రభుత్వంలో రూ.14కోట్లతో మంజూరు చేసి 80% పనులు పూర్తి చేసిన బకింక్ హామ్ కెనాల్ బ్రిడ్జిను నాలుగేళ్ల గడుస్తున్నా పూర్తి చేయనందుకు నిరసన తెలిపారు. ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, నేతలు పాల్గొన్నారు.

విజ్ఞప్తి

## వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును సీఎం చేయాలి

బోడపాడు గ్రామం మార్కాపురం మండలంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు బొగ్గు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు వద్దకు వెళ్లి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును సీఎం చేయాలని కోరారు.

ఆశాభావం

## వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యం

రానున్న ఎన్నికలలో టిడిపి గెలుపు తథ్యం అని రాష్ట్రానికి మంచి రోజులు రానున్నాయని ఆ పార్టీ మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్ మెంట్ కో-ఆర్డినేటర్ కందుల రామిరెడ్డి అన్నారు. పట్టణంలోని 7వ వార్డులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలింపించాలని కోరారు.



LISTEN

ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలంలోని పూరిమెట్ల, భీమవరం గ్రామాల్లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి నిర్వహించారు. పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో సంక్షేమానికి దూరమైన ప్రజలు: ముత్తుముల

అధ్వానం

అలివిగాని హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి నిబంధనల పేరుతో సంక్షేమ పథకాలకు కోత పెడుతున్నారని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి విమర్శించారు. అంబవరంలో మంగళవారం రాత్రి 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. పార్టీ శ్రేణులు, ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుని వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా నమోదు చేశారు. జగన్‌రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలకు దూరమై ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అశోక్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రద్దు చేస్తుండడమే కాకుండా ధరలపై అదుపులేదన్నారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, తాగునీటి సమస్యలను పరిష్కరించటం జరిగిందని, అర్హులైన ప్రతీ ఒక్కరికి పెన్షన్లు, పక్కా గృహాలు, అనారోగ్యంతో బాధపడే వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికంగా సహకారం అందించటం జరిగిందని, అంబవరం గ్రామంలో ప్రజల సౌకర్యార్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంపీయూపీ స్కూల్ నిర్మాణాలు చేపట్టామని గుర్తు చేశారు. గ్రామాల్లో అభివృద్ధి జరగాలన్న, ప్రజా సంక్షేమం జరగాలన్న తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని, రాబోవు ఎన్నికల్లో ప్రజలంతా వైసీపీకి తగిన బుద్ధి చెబుతారన్నారు.

ఇదేం న్యాయం

### వైసిపి నేతలకే హక్కు ఉంటుందా?

రాష్ట్రంలో ఎక్కడా సభలు, సమావేశాలు జరపకూడదని ప్రభుత్వం జీఓ జారీ చేయడం దారుణమని ముత్తముల అన్నారు. వైసిపి నాయకులకు ఒక్కరే హక్కు ఉంటుందా? అని నిలదీశారు. ప్రతిపక్షాల హక్కులను హరించడం దారుణమన్నారు.



LISTEN

ప్రకాశం జిల్లా, గిద్దలూరు మండలం, అంబవరం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కోవూరు స్పందన చూసి ఎమ్మెల్యే వెన్నులో వణుకు

బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నాయకులు విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు బహిరంగ సభకు హాజరైన కోవూరు నియోజకవర్గ ప్రజలను చూసి ప్రసన్న కుమార్ రెడ్డి వెన్నులో వణుకు పుట్టిందనీ, ఇక చంద్రబాబు గురించి, సభ గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. తన అహంకార పూరిత భాష మరోసారి చూపించుకున్న ప్రసన్న కుమార్ రెడ్డికి సమాధానం చెప్పే రోజు దగ్గర్లో ఉంది అని తెలిపారు. వవ్వేరు బ్యాంక్ కుంభకోణంలో ప్రాథమిక విచారణ పూర్తయి చైర్మన్ మోసం చేశారని షోకాజ్ నోటీసులు ఇచ్చిన ఎమ్మెల్యే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

రైతుల సమస్యలు పట్టించుకోరు. చార్జీల పెంపు ఊసెత్తరు. ఇసుక అక్రమ తవ్వకాల గురించి మాట్లాడరు. ఇంతటి అవినీతిలో ఉన్న ఈ ప్రభుత్వం ఉన్నా లేకున్నా ఒక్కటే.
- శంకర్ యాదవ్, టీడీపీ తంబళ్లపల్లె ఇన్‌చార్జి



## సంక్షిప్తం

కలిసికట్టుగా

### ఎన్నికల్లో టిడిపికి ఘన విజయాన్ని అందించాలి

వచ్చే ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పి, టిడిపిని మెజారిటీతో గెలిపించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యుడు అలం నరసానాయుడు పిలుపునిచ్చారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమంలో భాగంగా బుధవారం సింగనమల నియోజకవర్గం నార్పల మండలం దుగుమర్రిలో ఆయన పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆగ్రహంగా

### పేదల పొట్ట కొడుతున్న ప్రభుత్వమిది

పింఛన్లు, రేషన్ కార్డులు, వివిధ రకాల ప్రభుత్వ సంక్షేమ పథకా ల్లో కోతపెట్టి పేదల కడుపు కొడుతున్నారని టీడీపీ కళ్యాదుర్గం నియోజకవర్గ ఇన్‌చార్జి మాదినేని ఉమామహే శ్వర నాయుడు అన్నారు. స్థానిక కుందిర్పి మండలంలోని బసాపురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఉమామహేశ్వర నాయుడు హాజరయ్యారు. గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా వచ్చారు.

ఒక్కటిగా

### మదనపల్లిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా మదనపల్లి నియోజకవర్గంలోని మదనపల్లి మండలం ఈశ్వరమ్మ కాలనీలో బుధవారం టీడీపీ నాయకులు పర్యటించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దొమ్మలపాటి రమేష్ ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అసమర్థ పాలనను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మదనపల్లి మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



LISTEN

జీవో నెంబరు 1ను రద్దు చేయాలని కోరుతూ బుధవారం కడపలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట జీవో ప్రతులను దహనం చేస్తున్న టిడిపి, వామపక్షాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు

పిలుపు

### పాలన గాడిలో పడాలంటే చంద్రబాబు రావాలి

రాష్ట్రంలో అస్తవ్యస్తంగా ఉన్న పాలన పోయి, అభివృద్ధి అడుగులు వేయాలంటే చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రిగా రావాలని టీడీపీ కడప నియోజకవర్గ ఇన్‌చార్జి వీఎస్ అమీర్‌బాబు అన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమం బుధవారం కడపలోని 36, 37 డివిజన్లలో సాగింది. అమీర్ బాబు ఇంటింటికీ తిరుగుతూ వైసిపి అరాచక పాలన గురించి ప్రజలకు వివరించారు. అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ టీడీపీ అండగా నిలవాలని కోరారు.

# చంద్రబాబు కుప్పం పర్యటనపై పోలీస్ ఆంక్షలు: ఉద్రిక్తత

**అడుగడుగునా అనవసరపు నిబంధనలు టీడీపీ నాయకుల ముందస్తు అరెస్టులు**

టీడీపీ అధినేత కుప్పం నియోజకవర్గ పర్యటనపై పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు. అధినేత పర్యటనను అడ్డుకునేందుకు అడుగడుగునా అదనపు పోలీసు బలగాలను మోహరింపజేశారు. అనవసరపు ఆంక్షలు విధించారు. అయినప్పటికీ చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. శాంతిపురం మండలంలో వందల మంది పోలీసులు మోహరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పోలీసులు భారీగా శాంతిపురానికి చేరుకున్నారు. టీడీపీ ప్రచార రథం, సౌండ్ వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు, ఆ డ్రైవర్లు, సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారు. పర్యటనలో సౌండ్ సిస్టమ్ కోసం టీడీపీ నేతలు ఇప్పటికే అనుమతి కోరారు. అనుమతి ఇవ్వకపోగా, వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించడంపై స్థానిక టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కెనామాకులపల్లి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన స్టేజిని కూడా పోలీసులు తొలగించారు. చంద్రబాబు పర్యటించే అన్నిచోట్లా పోలీసులు భారీగా మోహరించారు.

వాగ్వాదం

### గడ్డూరులో ఉద్రిక్తత

గడ్డూరులో ఉద్రిక్తత చోటుచేసుకుంది. చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు వెళ్తున్న టీడీపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. క్రమంలో పోలీసులు, టీడీపీ శ్రేణుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.



LISTEN

కళ్యాణదుర్గం లోని బసాపు రంలో జరిగిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమానికి హాజరైన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

చైతన్యరథం

https://www.telugudesam.org/



దళిత యువకుడిపై దాడి చేసిన ఎంపీటీసీ మహేష్ నాయుడు, అతని అనుచరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చెయ్యాలి. గాయపడిన తేజకి మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలి.

– నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



LISTEN

పొన్నూరు పట్టణంలో జాగర్లమూడి సుధీర్‌బాబు నాయకత్వంలో వైసిపికి చెందిన యువతను టిడిపిలోకి ఆహ్వానించిన ధూళిపాళ్ల నరేంద్ర. టిడిపి నేతలు

ఆవేదన

## సామాన్యుల బతుకులు దుర్భరం

వైసిపి పాలనలో సామాన్యుల బతుకులు దుర్భరంగా మారాయని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ హయాంలో అన్నిచోట్ల దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలు ఎక్కువతున్నాయని అన్నారు. ప్రజల తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. అనకాపల్లి మండలం బవులువాడ గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పరాకాష్ట

## జగన్‌పాలనకు అంతిమ ఘడియలు:అచ్చెన్న

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గ పర్యటనను అడ్డుకోవడం జగన్ నియంతృత్వ పోకడలకు పరాకాష్ట అని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. కుప్పం నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలపై జగన్ ఆదేశాలతోనే పోలీసులు దమనకాండకు దిగారని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు సృష్టిస్తున్న ఈ అరాచకానికి తగిన రీతిలో బదులిస్తామని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా చంద్రబాబునాయుడు చేస్తున్న పర్యటనను అడ్డుకోవడం జగన్ ఫ్యాక్షనిస్టు పోకడలకు అద్దంపడుతోందని అన్నారు.

అసమర్థ పాలనకు నిదర్శనం

# రోడ్‌షోలు, సభలు రాజ్యాంగం కల్పించిన హక్కు

### చంద్రబాబు సభలకు భయపడ్డ జగన్
### మీడియా సమావేశంలో సవితమ్మ

ఆంధ్రప్రదేశ్‌లో ర్యాలీలు, బహిరంగసభలు, సమావేశాలు, రోడ్ షోలు జరప కూడదని రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇవ్వడం దుర్మార్గం అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ పేర్కొన్నారు. బుధవారం పెనుకొండ పట్టణంలోని సవితమ్మ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నాయకులతో కలసి ఆమె మాట్లాడుతూ ఇటీవల టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలకు, రోడ్డు షోలకు ప్రజలు ప్రాంతాలకు, అతీతంగా వెళ్లిన ప్రతిచోట బ్రహ్మరథం పడుతున్నారన్నారు. జగన్‌కు ఏంచేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారని తెలిపారు. గుంటూరులో జరిగిన చంద్రబాబు సభలో ఒక పథకం ప్రకారం జగన్ డైరెక్షన్లో కొంతమందిని ముందుగానే సెట్ చేసి వచ్చిన కిరాయి గుంపు, అక్కడ వున్న లబ్ధిదారులకు కానుకలు అందవని భ్రమ కల్పించారన్నారు. తొక్కిసలాట జరిగే విధంగా ప్లాన్ చేసి దుర్ఘటన జరిగిన వెంటనే మీడియాలో వ్యతిరేక ప్రచారాలు చేసి వెంట వెంటన వైసిపి నాయకులు ఒకరి వెంట ఒకరు మీడియాలో ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ప్రభుత్వ పనితీరుకు వ్యతిరేకంగా ర్యాలీలు, ధర్నాలు నిర్వహించే హక్కు ప్రతిపక్ష పార్టీలకు, పౌరులకు భారతరాజ్యాంగం కల్పించిన భావస్వేచ్ఛ, ప్రాథమిక హక్కులను కాదని ర్యాలీలు, రోడ్డు షోలకు అనుమతులు లేకుండా చేయుటం ఈ ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనం, కాదా అని ప్రశ్నించారు. ఇకనైనా జగన్ ప్రభుత్వం, భారత రాజ్యాంగం ప్రతిపక్ష పార్టీలకు, పౌరులకు కల్పించిన హక్కులను కాపాడి ప్రభుత్వం విడుదల చేసిన జి, ఓ ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాధవ నాయుడు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, అడదాకులపల్లి మాజీ సర్పంచ్ ప్రసాద్ , త్రివేంద్ర నాయుడు, కౌన్సిలర్ గీతా హనుమంతు, బాలాజీ నాయక్, హరి తదితరులు పాల్గొన్నారు.

పంపిణీ

## తిరువూరులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి

తిరువూరు పట్టణంలో బుధవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలు నిర్వహించారు. తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ సిహెచ్. దేవదత్ నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. పేదల పట్ల జగన్ చేస్తున్న అన్యాయాలను వివరించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి అసమర్థ పాలనకు చరమగీతం: టిడిపి

వైసిపి అసమర్థ పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని టిడిపి నేతలు పునరుద్ఘాటించారు. వేముల మండలం వి.కొత్తపల్లె గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కడప పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవి, సీనియర్ నాయకులు మల్లెల లింగారెడ్డి, పేర్ల పార్థసారథిరెడ్డిలు హాజరయ్యారు. గ్రామంలోని సమస్యలు తెలుసుకుని, ఇంటింటి కరప్రతాలు పంచిపెట్టారు. ప్రభుత్వం ప్రజావేదిక కూల్చివేతతో పతనం ప్రారంభమైందన్నారు.



LISTEN

వి.కొత్తపల్లి గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాసరెడ్డి, బిటెక్ రవి తదితరులు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

## ఆ సంవత్సరం ఈ రోజు

**1955**



పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ జన్మదినం. జాతీయ రాజకీయలలో అమె క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు.

వసంతాల తెలుగుదేశం

చైతన్యరథం

గురువారం, 5 జనవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



1986లో ఏప్రిల్ 18న తిరుపతిలో దివ్యారామం నిర్మాణానికి ముఖ్యమంత్రి హెూదాలో శంకుస్థాపన చేసిన ఎన్టీ రామారావు.

## రాబడి ముబ్బడిగా మరి అభివృద్ధి?

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు, అందుకని ఏపీ ప్రభుత్వం అందిన చోటల్లా అప్పులు చేస్తున్నది. ఇది అందరూ అనుకునే మాట. కానీ ఆదాయ గణాంకాలు పరిశీలిస్తే ఇదంతా నిజం కాదని తెలుస్తోంది. మరి ఆదాయం బాగానే ఉన్నప్పుడు ప్రభుత్వం అప్పులు ఎందుకు చేస్తున్నట్టు? ఆ డబ్బులు ఎటు పోతున్నదన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. రాబడి బాగానే ఉండి అప్పులు కూడా చేస్తున్నప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి కనిపించాలి గాని దాన్ని జాడే లేదు. కొత్త పరిశ్రమలు పెట్టడం కానీ, యువతకు ఉపాధి అవకాశాలు కలిపిస్తోన్న దాఖలాలు లేవు. ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు కూడా సకాలంలో అందడం లేదు. పోలవరం లాంటి ప్రాజెక్టులు ఏమైనా పూర్తి చేశారా, అంటే అదీ లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, పథకాల డబ్బులు, రెవెన్యూ లోటు నిధులు క్రమం తప్పకుండా రాష్ట్ర ఖజానాకు జమ అవుతూనే ఉన్నాయి అలాగే పన్నుల రూపంలో ఆదాయం బాగానే ఉంది. ఈ మొత్తం నెలకు రూ.12 వేల కోట్ల నుంచి రూ.12.5 వేల కోట్ల వరకు ఉంటుంది.రాష్ట్రంలో అభివృద్ధి జాడలు లేనప్పటికీ వ్యాపారాల వల్ల జీఎస్టీలో 26% వృద్ధి సాధ్యమైంది.రిజిస్ట్రేషన్ ఆదాయం కూడా గత ఏడాది కంటే భారీగా పెరిగింది భారీగా రూ.3 వేల కోట్ల వరకు పెరిగింది. పెట్రోలు, మద్యం ధరలు ఎంతగా పెరిగిన ఆదాయం మాత్రం తగ్గలేదు.ఇటు రాష్ట్రం పన్నుల రూపంలో, కేంద్ర పథకాలు గ్రాంట్ల రూపంలో గత ఏడాది రూ.1, 54 వేల కోట్ల ఆదాయం లభించింది. 2022-23లో ఇప్పటికే రూ.69, 600 కోట్ల అప్పులున్నాయి.

## ధర్మాన అసందర్భపు ప్రేలాపనలు

విశాఖను రాజధానిగా ప్రకటించాలి, లేదంటే కొత్త రాష్ట్రంగా ఏర్పాటు చేయాలి. సాక్షాత్తు రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు శ్రీకాకుళం జిల్లాల్లో పలుచోట్ల మాట్లాడుతూ చెప్పిన మాటలు ఇవి. బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి మళ్ళీ రాష్ట్రాన్ని విభజించాలని డిమాండ్ చేయడం ఏమాత్రం సబబుగా లేదు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదును అభివృద్ధి చేశాక విభజనతో విడిచిపెట్టి వచ్చామని, అదే పునరావృతమైతే ఈ ప్రాంతం అంటే ఆయన దృష్టిలో ఉత్తరాంధ్ర 70 ఏళ్ల పాటు వెనుకబాటు తనంతో ఉండాల్సి వస్తుందని తమ ఆవేదనను ఈ రకంగా బయటపెట్టారు. ఈ మాటలు పరిశీలిస్తే భవిష్యత్తుకు ఏమైనా సంకేతమా ప్రత్యేక ఉత్తరాంధ్ర రాష్ట్రం డిమాండ్ కూడా రాబోతున్నదా?

# తెలంగాణకు ఆదాయ మార్గం చూపిన చంద్రబాబు విజన్




శ్రీనివాస ప్రసాద్

నాయకుడు అనే పదానికి చంద్రబాబునాయుడు నిలువెత్తు నిదర్శనం. అధికారం వున్నా లేకున్నా చంద్రబాబు చూపిన బాట భావితరాలకు ఆదర్శం అవుతుందంటే అంతకు మించి కావలసింది ఏముంటుంది? అమరావతి రాజధాని నిర్మాణం కోసం చంద్రబాబు ఎంచుకున్న భూసమీకరణ (ల్యాండ్ పూలింగ్) విధానం ఇప్పుడు తెలంగాణ రాష్ట్రానికి అనుసరణీయం అయింది. మూడు దశాబ్దాల క్రితం సైబరాబాద్ నిర్మాణం ద్వారా తెలంగాణ అభివృద్ధికి బీజం వేసిన రీతిలోనే, చంద్రబాబు ఆలోచన నేడు ఆ రాష్ట్ర అభివృద్ధికి సరికొత్త దిశానిర్దేశం చేస్తోంది. పన్నేతర ఆదాయం పెంపుపై దృష్టి సారించిన తెలంగాణ ప్రభుత్వం తాజాగా 20 పట్టణాలలో భూ సమీకరణ విధానానికి శ్రీకారం చుట్టింది. అమరావతి ప్రాంతంలో దాదాపు 29 వేలమంది రైతులు 33 వేల ఎకరాలను ప్రభుత్వానికి ఇచ్చారు. అందుకు ప్రతిగా వారికి కొంత విస్తీర్ణంలో అభివృద్ధి చేసిన ప్లాట్లను అందజేసే విధంగా ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. అదే తరహాలో తెలంగాణలోని 20 ప్రాంతాలలో నగరపాలక, పట్టణాభివృద్ధి సంస్థలు, జిల్లా కేంద్రాలలో భూసమీకరణ విధానంలో భూమి సేకరించి, వాటిలో ప్రభుత్వమే లే అవుట్‌లు వేసి విక్రయించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు ప్రతిగా భూములు ఇచ్చిన రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్‌లను ఇస్తారు. వెంచర్‌లలో లే అవుట్‌ల విక్రయం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. ఇందుకు సంబంధించి వరంగల్, జనగామ ప్రాంతాలలో ప్రభుత్వం నోటిఫికేషన్ సైతం జారీ చేసింది. ల్యాండ్ పూలింగ్ విధానంలో సేకరించిన ప్లాట్‌ల విక్రయం ద్వారా రానున్న ఆర్థిక సంవత్సరం ముగింపులోగా 10 వేల కోట్ల ఆదాయం ఆర్జించాలనేది లక్ష్యంగా వుంది. పన్నేతర ఆదాయాన్ని పెంచుకోవాలనుకునే ప్రభుత్వాలకు భూసమీకరణ ఒక సువర్ణావకాశంగా మారింది.




WATCH LISTEN

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



నేరాంధ్రప్రదేశ్‌గా ముద్ర పడిన ఏపిలో పోలీసులు ఏం చర్యలు తీసుకున్నారు? కేవలం చంద్రబాబు సభల్ని అడ్డుకునేందుకు మాత్రమే చీకటి జీవో తెచ్చారంటే ఎంతగా భయపడుతున్నారో అర్థమవుతోంది.

– గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్యే

## ఏమన్నారంటే



### భయానికి బ్రాండ్ అంబాసిడర్‌గా జగన్: అనిత

ముఖ్యమంత్రి జగన్ భయానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారని తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు అనిత ఎద్దేవా చేశారు. జనాల్లోకి వెళ్లాలి అంటే జగన్‌కు భయం అందుకే పరదాల మాటున సభలు నిర్వహిస్తున్నారన్నారు. సిఎం సభల్లో నల్లరంగు, పసుపు రంగు కనపడకూడదు అంటున్నారంటే ఎంత భయం పట్టుకుందో అర్థమవుతోందన్నారు. కందుకూరు సంఘటన దురదృష్టకరం. కానీ గుంటూరులో మాత్రం వైసిపి కుట్ర కనిపిస్తోందన్నారు. జీవో ఇచ్చిన మరసటి రోజే రాజమండ్రి ఇరుకు సందులో సిఎం రోడ్‌షో చేయొచ్చా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో సిఎం సభలు జరపడానికి, టిడిపి నేతలు అరెస్ట్‌కు పోలీసులు పని చేస్తున్నారన్నారు.



### హిట్లర్, తుగ్లక్‌లకు ప్రతిరూపం జగన్: యనమల

ముఖ్యమంత్రి జగన్ హిట్లర్, తుగ్లక్, గోబెల్స్‌లకు ప్రతిరూపమని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు విమర్శించారు. జీవో నెం.1తో ప్రశ్నించే గొంతును అణిచివేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆర్టికల్ 19ను అడ్డుకొనే చట్టమే లేదన్నారు. రాష్ట్రపతి అనుమతి లేకుండా ఇష్టానుసారంగా చట్టాలను మారుస్తున్నారని మండిపడ్డారు. బ్రిటీష్ కాలం నాటి యాక్ట్ 1861 ఉపయోగించి అర్ధరాత్రి చీకటి జీవో నెం.1ని జారీ చెయ్యడం దుర్మార్గపు చర్య అని అన్నారు. విద్యార్థులు, కార్మికులు, రైతులు, నిరుద్యోగులు, మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులు వారి సమస్యలపై శాంతియుత ప్రదర్శనలను అణచివేస్తున్నారని యనమల ఆగ్రహం వ్యక్తం చేశారు.



### పేదల రక్తం తాగి పెత్తాందారు జగనే: కూన రవికుమార్

పెత్తాందారులందూరు ప్రతిపక్షాలవారు నేను సామాన్యుడిని అని చెప్పిన జగన్ పేదల రక్తం తాగే పెత్తాందారే అని మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. తన పెత్తాందారు లక్షణాలన్నీ ఎదుటివారి మీదకు నెట్టి పబ్బం గడుపుకునే కుట్రదారుడన్నారు. అవినీతికు అమడ దూరంలో ఉన్న చంద్రబాబు పెత్తాందారా? అవినీతిలో మునిగి పోయిన మీరు పెత్తాందారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అనేక పింఛన్ల రద్దు చేశారు. ట్రాన్స్‌జెండర్స్ పెన్షన్లు రద్దు చేసిన మీకంటే పెత్తాందారు ఎవరున్నారని మండిపడ్డారు. పెన్షన్‌కు పేటెంట్ రైట్ తెలుగుదేశం పార్టీనే అన్నారు. ఈ నాలుగేళ్లలో పెంచిన పెన్షన్లు 8 లక్షలు పైబడి మాత్రమే అని ధ్వజమెత్తారు.



### రాష్ట్రంలో అప్రకటిత ఎమార్జెన్సీ నడుస్తోంది: వర్ల రామయ్య

రాష్ట్రంలో అప్రకటిత ఎమార్జెన్సీ నడుస్తోందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. చంద్రబాబు సభలకు వస్తున్న జనాధరణ చూసి మీరు, మీ పాలన వ్యవస్థపై విశ్లేషణ చేసుకోకుండా బ్రిటిష్ కాలం నాటి చట్టాలను అడ్డంపెట్టుకుని ప్రతిపక్షాల గొంతునొక్కడం సరికాదన్నారు. గంటూరు ఘటనపై మీకు ధైర్యముంటే కేసు దర్యాప్తు చేయాలన్నారు. ఎన్నారైను అరెస్టు చేయడం పనికిమాలిన చర్యగా అభివర్ణించారు. చీకటి జీవోతో ప్రతిపక్షాల గొంతనొక్కలేరని స్పష్టం చేశారు. కుప్పంలో పోలీసులు చేస్తున్న ఓవరాక్షన్‌కు డిజిపి క్షమాపణ చేపాలని డిమాండ్ చేశారు.

## ఇదేం ఖర్మ



LISTEN

కుప్పం, శాంతిపురం మండలం, కెనమాకులపల్లి పంచాయతీలో రచ్చబండ కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన వేదికను పోలీసులు ఎలా ధ్వంసం చేసారో చూడండి.



LISTEN

చిత్తూరు జిల్లాలో టిడిపి కార్యకర్తలు, మహిళలపై పోలీసులు లాఠీఛార్జి చేశారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కొందరు మహిళలను స్పృహ తప్పి పడిపోయారు.

# అక్కడ డోలీయే అంబులెన్స్!

## గర్భిణిని 24కి.మీ. మోసి ఆస్పత్రికి తరలించిన మహిళలు

### ఆవేదన



మన్యం ప్రజలకు కనీస ఆరోగ్య సేవలు కూడా కరువయ్యాయి. ప్రాణంమీదకొస్తే వైద్యం చేసే దిక్కులేకుండా పోయింది. అంబులెన్స్ సంగతి దేవుడెరుగు... కనీసం రోడ్డు కూడా లేకపోవడంతో నెలలు నిండిన గర్భిణులను డోలీ కట్టి కిలోమీటర్ల దూరం మోసుకెళ్లాల్సిన దుర్భర పరిస్థితి నెలకొంది. అధికారులు ప్రకటనలకు, వాస్తవ పరిస్థితికి పొంతనే లేదు. తాజాగా అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగెడ్డలో జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనం. పాడేరు మండలంలో మోదాపల్లి పంచాయతీ కాంగెడ్డ గ్రామానికి చెందిన పాంగి జ్యోతి అనే గర్భిణికి పురిటి నొప్పులొచ్చాయి. వెంటనే ఆస్పత్రికి తరలించాల్సిన పరిస్థితి. రహదారి సదుపాయం లేకపోవడం, గ్రామంలో మగవారు కూడా అందుబాటులో లేకపోవడంతో మహిళలే డోలీలో ఆమెను మూడు కిలోమీటర్ల దూరంలోని మినుములూరు పీహెచ్‌సీకి తీసుకొచ్చారు. కాంగెడ్డ ఈదులపాలెం పీహెచ్‌సీ పరిధిలోకి వస్తుందని, ఇక్కడ సరైన సౌకర్యాలు లేవని, అక్కడే ప్రసవం చేయాలని ఆరోగ్య సిబ్బంది చెప్పడం గమనార్హం. దీంతో చేసేది లేక నొప్పులతో బాధపడుతున్న గర్భిణిని అక్కడ నుంచి డోలీలోనే 24 కిలోమీటర్ల దూరంలోని ఈదులపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రభుత్వం ఈ ఘటనతోనైనా కళ్లు తెరవాలని స్థానికులు అంటున్నారు.



# యువత

చైతన్యరథం

https://www.telugudesam.org/

జీవితంలో విజయం సాధించాలంటే కఠోర శ్రమ, నిజాయితీ ఒక్కటే సరిపోదు. దీర్ఘకాలిక విజేత అవ్వాలంటే మాట్లాడే నైపుణ్యాలు కూడా ఎంతో అవసరం. అందరితో కలిసేలా ఉండడం కూడా ఓ నైపుణ్యమే అని మరవొద్దు.



హెల్ప్ డెస్క్

## ప్రయాణం చలిలోనూ సాఫీగా సాగాలంటే

బండి లేకుండా కుర్రాళ్లకి రోజు ముందుకెళ్లదు. ఆ బండికేమో ఈ చలికాలం అంటే వణుకు. తరచూ మొరాయిస్తుంది. ప్రయాణం సాఫీగా సాగాలంటే శీతాకాలంలో మనకి స్వెటర్లు, జాకెట్లు ఎంత అవసరమో ద్విచక్రవాహనాలకూ కవర్లు అంతే. ముఖ్యంగా వాహనాలు బయట పెట్టినప్పుడు కవర్లతో కప్పి ఉంచాలి. లేదంటే స్టార్టింగ్ సమస్యలొస్తాయి. ఇంజిన్, ఇతర విభాగాలు.. బిగుసుకుపోతాయి. చలికాలంలో టైర్లలో గాలి తగ్గిపోతుంటుంది. పొగమంచు కురుస్తున్న సమయంలో టైర్లు రోడ్డుపై జారిపోతుంటాయి. దూర ప్రయాణాల్లో టైర్ ప్రెషర్‌ని తప్పకుండా పరీక్షిస్తుండాలి. ఈ సమయంలో రేడియేటర్ బిగుసుకుపోయే సమస్య వస్తుంటుంది. విరుగుడుగా యాంటీ ఫ్రీజ్‌లు ఉపయోగించాలి. కూలెంట్‌లు, యాంటీ ఫ్రీజ్‌లు కలిపిన ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి.

## క్రాప్డ్ టాప్స్‌తో నయాలుక్

ఒకప్పటి పాపులర్ వింటర్ మఫ్లర్ పాతబడింది. అమ్మాయిలు ఇష్టంగా ధరించే షావెల్స్, స్కార్ఫ్‌లపై మోజు తీరింది. ఈ వింటర్ సీజన్‌లో క్రాప్డ్ టాప్స్‌కు కాలేజ్ గాళ్స్ ఎక్కువ ప్రిఫరెన్స్ ఇస్తున్నారు. క్రాప్డ్ టాప్‌కు జోడీగా డిఫరెంట్ బాటమ్స్ జత చేస్తున్నారు. టాప్, బాటమ్ మధ్య ఉన్న గ్యాప్ నయాలుక్ ఇస్తుంది. ఈ వింటర్ సీజన్‌లో క్రాఫ్డ్ టాప్‌పై మగువలు మనసు పారేసుకుంటున్నారు. సినీ తారలు కూడా బయటకు వెళ్లే సమయాల్లో ఈ కలెక్షన్‌కే ప్రాధాన్యం ఇస్తున్నారు. నెక్ లెస్, యూ నెక్, కాలర్డ్ నెక్ ఇలా డిఫరెంట్ మోడల్స్‌లో ఈ క్రాప్డ్ టాప్స్ అందుబాటులో ఉన్నాయి. అలాగే లెదర్ డ్రెస్‌లను వేసుకుంటే ఫ్యాషన్ లుక్ ఇవ్వడమే కాదు వెచ్చగానూ ఉంచుతాయి. వీటిని కాలేజీలకు, ఆఫీసులకు మాత్రమే కాకుండా కొన్ని అఫీషియల్ పార్టీల్లోనూ వేసుకోవచ్చు.



# చదువు

గేట్ పరీక్ష అడ్మిట్ కార్డులను ఐఐటీ కాన్పూర్ అధికారిక వెబ్‌సైట్ http://gate.iitk.ac.in/ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## తర్వాత ఏం చేద్దాం?

బీబీఏ పూర్తి చేసుకోబోతున్న విద్యార్థుల్లో కామన్‌గా ఉండే సందేశం.. తర్వాత ఏంచేయాలి అని అయితే దీనికి సంబంధించి కెరియర్ కౌన్సెలర్లు ఏమంటున్నారంటే పీజీలో డిజిటల్ మార్కెటింగ్, ఈ కామర్స్ స్పెషలైజేషన్ సంబంధిత కోర్సులు చదవడం శ్రేయస్కరం. బీబీఏ తరువాత కనీసం రెండు సంవత్సరాలు ఈ రంగాల్లో ఏదైనా ఉద్యోగం చేసి CAT,XAT, NMAT, SNAP, MAT,CMAT,IFT టెస్ట్ లాంటి ప్రవేశ పరీక్షలు రాసి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ఎంబీఏ చేసే ప్రయత్నం చేయండి. చాలా ఎంబీఏ కళాశాలల్లో డిజిటల్ మార్కెటింగ్, ఈ కామర్స్ లాంటి స్పెషలైజేషన్లు ప్రత్యక్షంగా 'అందుబాటులో ఉండకపోవచ్చు, కానీ మార్కెటింగ్, ఆపరేషన్స్ లాంటి స్పెషలైజేషన్లలో ఇవి కోర్సులుగా ఉంటాయి. ఒకవేళ కోర్సులుగా అందుబాటులో లేనప్పటికీ మీరు సమ్మర్ ప్రాజెక్ట్, ఫైనల్ ప్రాజెక్ట్ ను ఈ రంగాల్లో చేస్తే గత అనుభవం ఆధారంగా మెరుగైన ఉద్యోగాన్ని పొందే అవకాశం ఉంటుందని చెబుతున్నారు కెరియర్ కౌన్సెలర్లు.



హెల్ప్ డెస్క్

## ఎస్‌బిఐ క్లర్క్ ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్లర్క్ ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసింది. ఈ పరీక్షకు హాజరైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ https://sbi.co.in లేదా https://www.ibps.inలో ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రిలిమినరీ పరీక్ష నవంబర్ 12, 19, 20 మరియు నవంబర్ 25, 2022 తేదీల్లో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం అక్టోబర్ 30న అడ్మిట్ కార్డులు జారీ చేశారు. ఈ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ద్వారా ఎస్ బిఐలో మొత్తం 5,008 ఖాళీ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఎస్‌బిఐ క్లర్క్ ప్రిలిమ్స్ పరీక్షలో విజయం సాధించిన అభ్యర్థులు ఇప్పుడు మెయిన్స్ పరీక్షకు హాజరు కావాలి. మెయిన్ పరీక్షలో విజయం సాధించిన అభ్యర్థుల ఇంటర్వ్యూ తర్వాత తుది జాబితాను విడుదల చేస్తారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

దేశవ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న ఆ యువకునికి ధన్యవాదాలు. కృషిని మెచ్చుకుంటున్నా. నేను ఆర్ఎస్ఎస్ కార్యకర్తను. జోడో యాత్రను ఆర్ఎస్ఎస్ ఖండించలేదు.

-చంపత్‌రాయ్, అయోధ్య రామాలయ ట్రస్ట్ కార్యదర్శి





# సరిహద్దు చొరబాట్లన్నీ చైనావే: టిబెటన్ ప్రవాస అధ్యక్షుడు త్సెరింగ్

ఇండో-టిబెటన్ సరిహద్దు వెంబడి జరిగిన అన్ని చొరబాట్లు ఏకపక్షమైనవని, చైనా చేసినవేనని టిబెటన్ ప్రవాస ప్రభుత్వ అధ్యక్షుడు పెన్పా త్సెరింగ్ నొక్కి చెప్పారు. ప్రవాస అధ్యక్షుడిని సిక్యోంగ్ అని కూడా వ్యవహరిస్తారు. పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో టిబెట్ 1914 ఒప్పందంపై సంతకం చేసిందని, ఇది మెక్‌మోహన్ రేఖ వెంట తన మాతృభూమి, భారతదేశం మధ్య సరిహద్దును ఏర్పాటు చేసిందని, తవాంగ్ భారతదేశంలో అంతర్భాగమని అన్నారు. చైనీస్ వైపు నుంచి అన్ని చొరబాట్లు జరుగుతున్నాయని తమకు తెలుసునని త్సెరింగ్ చెప్పారు. ఇటీవల తవాంగ్‌లోను, లడఖ్‌లోను భారత సైన్యం, చైనా పీఎల్‌ఏ మధ్య జరిగిన ఘర్షణల సందర్భంగా ఆయన మాట్లాడారు. '1959 వరకు భారతదేశం, చైనా మధ్య సరిహద్దు లేదు. ఇది టిబెట్‌తో ఉంది. మేము బ్రిటిష్ ఇండియా, టిబెట్ మధ్య 1914 సిమ్లా ఒప్పందానికి సంతకం చేశాం. చట్టబద్ధమైన సరిహద్దుగా మెక్‌మోహన్ రేఖపై చాలా దృఢంగా ఉన్నా'మని ఆయన స్పష్టం చేశారు. తవాంగ్‌ను భారత్‌లో అంతర్భాగంగా తాము పూర్తిగా గుర్తించామని త్సెరింగ్ చెప్పారు. 1959లో అప్పటి టిబెటన్ ప్రభుత్వ అధిపతి దలైలామా, చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీచే క్రూరంగా అణిచివేతకు గురైన టిబెటన్ల తిరుగుబాటు తర్వాత లాసా నుంచి భారతదేశానికి పారిపోయారు. 1950లో కమ్యూనిస్ట్ చైనా టిబెట్‌ను ఆక్రమించినప్పటికీ, దలైలామా ప్రభుత్వం బీజింగ్‌తో ఏర్పాటు చేసిన ఒప్పందంలో టిబెట్‌ను స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రాంతంగా గుర్తించి పనిచేసింది.

ప్రమాదం

## చండీఘడ్‌లో లైవ్‌బాంబు తొలగింపు

చండీగఢ్‌లోని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ నివాసం సమీపంలో లైవ్ బాంబు కనుగొన్నారు. పంజాబ్, హర్యానా ముఖ్యమంత్రులు ఇక్కడ ఉపయోగించే హెలిప్యాడ్‌కు సమీపంలో కనుగొన్న లైవ్ బాంబును సైన్యం బాంబు నిర్వీర్య నిపుణులు తొలగించడంతో ప్రమాదం తప్పిందని ఒక అధికారి తెలిపారు.



అంతర్గతం

## ఢిల్లీలో బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశం

బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశం జనవరి 16, 17 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనుంది. రాబోయే తొమ్మిది రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు, భారతదేశం అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన జి-20 సమావేశం, జాతీయ కార్యవర్గానికి పొడిగింపు ఆమోదం ఎజెండాలో ఉన్నాయి. అధ్యక్షుడు నడ్డా మరో ఏడాది అధికారంలో ఉంటారు.



అప్రమత్తం

## ఢిల్లీలో పొగమంచు దుప్పటి

ఢిల్లీలో బుధవారం ఉదయం కనిష్ట ఉష్ణోగ్రత 4.4 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఈ సీజన్‌లో కనిష్ట స్థాయి ధర్మశాల, నైనిటాల్, డెహ్రాడూన్ కంటే దేశ రాజధాని శీతలంగా మారింది. పొగమంచు దట్టమైన పొర దృశ్యమానతను 200 మీటర్లకు తగ్గించింది. ట్రాఫిక్‌పై ప్రభావం చూపింది. పొగమంచు కారణంగా రైళ్లు బాగా ఆలస్యమైనట్లు రైల్వే అధికార ప్రతినిధి తెలిపారు.

శాంతికోసం

## యుద్ధానికి వ్యతిరేకం, మాపై బలవంతంగా రుద్దితే పోరాడతాం



భారతదేశం ఎప్పుడూ యుద్ధానికి వ్యతిరేకంగా ఉంటుంది. అయితే 'అది మాపై విధించినట్లయితే పోరాడతా'మని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అరుణాచల్ ప్రదేశ్‌లో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బిఆర్ఓ) నిర్మించిన 28 మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా అన్నారు. 724 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రాజెక్టుల్లో 22 వంతెనలు, మూడు రోడ్లు, మూడు ఇతర ప్రాజెక్టులు ఉన్నాయి. 'భారతదేశం ఎప్పుడూ యుద్ధానికి వ్యతిరేకం. ఇది మా పాలసీ. మాకు యుద్ధంపై నమ్మకం లేదు. కానీ మాపై బలవంతంగా ప్రయోగిస్తే పోరాడతాం.అందుకు మా సాయుధ బలగాలు సిద్ధంగా ఉన్నా'యని ఆయన చెప్పారు.

న్యాయ సమస్య

## పెనాల్టీలో 10శాతం చెల్లించాలని గూగుల్‌కు ఆదేశం

టెక్ దిగ్గజం గూగుల్‌పై ఫెయిర్ ట్రేడ్ రెగ్యులేటర్ సీసీఐ విధించిన రూ.1,337.76 కోట్ల పెనాల్టీలో 10 శాతం చెల్లించాలని నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రిబ్యునల్ బుధవారం ఆదేశించింది. కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా పెనాల్టీ కార్యకలాపాలపై తక్షణమే స్టే ఇవ్వడానికి నిరాకరించిన బెంచ్, ఇతర పక్షాల వాదన విన్న తర్వాత ఏదైనా ఆర్డర్‌ను జారీ చేస్తామని తెలిపింది. అప్పీలేట్ ట్రిబ్యునల్ సీసీఐకి నోటీసులు జారీ చేసింది. మధ్యంతర స్టేపై విచారణ కోసం ఫిబ్రవరి 13న కేసును జాబితా చేయాలని ఆదేశించింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

బ్రెజిల్ నూతన అధ్యక్షుడు లూలాకు శుభాకాంక్షలు. చైనా, బ్రెజిల్ అంతర్జాతీయ స్థాయిలో ఆవిర్భవిస్తున్న కీలక మార్కెట్లు. మావి వ్యూహాత్మక, భాగస్వామ్య దేశాలు.
- జిన్‌పింగ్, చైనా అధ్యక్షుడు





LISTEN

మాస్కో సైనిక ప్రచారం ప్రారంభమైనప్పటి నుంచి టెలివిజన్ ఛానెల్‌లు ఉక్రెయిన్‌లో పోరాడుతున్న రష్యన్ దళాలను హీరోలుగా కీర్తిస్తూ ప్రచారాన్ని వేగవంతం చేశాయి.

# నాజీయిజానికి వ్యతిరేకంగా పుతిన్ పిలుపు
# సినిమాల్లో డాక్యుమెంటరీలకు ఆదేశం

ఉక్రెయిన్‌పై జరుపుతున్న యుద్ధంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లో ఆత్మ విశ్వాసం సడలుతోందనిపిస్తోంది. దాదాపు పదినెలల నుంచి యుద్ధం చేస్తున్నప్పటికీ రష్యా అనుకున్న విజయాన్ని రాకపోవడం, పైగా తన సైనికులు పెద్దసంఖ్యలో మరణిస్తుండడం ఆయనలో నైరాశ్యానికి కారణంగా నిలుస్తున్నట్టుగా ఉంది. దీనికి తోడు నిన్నటి వరకు మౌనం పాటించిన భారత్ నేడు కొంచెం స్వరం పెంచడంతో రష్యాను ఆత్మరక్షణలో పడేసినట్లయింది. యుద్ధంలో రష్యాకు ఏమాత్రం తగ్గకుండా ఉక్రెయిన్ కూడా పాశ్చాత్య దేశాలు అందించిన ఆయుధాలతో ధీటుగా పోరాడుతోంది. దీంతో రష్యా సైన్యానికి కూడా నష్టాలు ఎక్కువగానే ఉంటున్నాయి. అందుకే రష్యా సైన్యంలోను, ప్రజల్లోను దేశభక్తిని, స్ఫూర్తిని నింపేందుకు నాజీయిజం వ్యతిరేక నినాదాన్ని పుతిన్ అందుకుంటున్నారు. వచ్చే ఫిబ్రవరి నాటికి నియోనాజీ భావజాలానికి వ్యతిరేకంగా చేసిన పోరాటాన్ని ప్రతిబింబించే డాక్యుమెంటరీ చిత్రాలను సినిమాల్లో ప్రదర్శించాలని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మంగళవారం తన ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఈ ఉత్తర్వును అమలు చేయడానికి సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు ఫిబ్రవరి 1 వరకు గడువు ఉందని క్రెమ్లిన్ ఒక ప్రకటనలో తెలిపింది. గత ఏడాది ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌కు సైన్యాన్ని పంపి ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన పుతిన్, పాశ్చాత్య అనుకూల దేశాన్ని సైనికీకరణ, 'డి-నాజిఫైడ్' చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉక్రెయిన్‌లోని మకివ్కాపై దాడి వెనుక సైనికుల ఫోన్ వినియోగం ఉందని రష్యా పేర్కొంది. ప్రత్యేక సైనిక ఆపరేషన్‌లో పాల్గొనేవారి వీరత్వానికి అంకితమైన డాక్యుమెంటరీలను రూపొందించే రష్యన్ చిత్రనిర్మాతలకు సహాయం అందించాలని పుతిన్ రక్షణ మంత్రిత్వ శాఖను ఆదేశించారని క్రెమ్లిన్ అధికారిక పదాన్ని దాడికి ఉపయోగించింది. మార్చి 1లోగా నివేదించే అధ్యక్షుడికి నివేదించాలని రక్షణ మంత్రి సెర్గీ షోయిగును ఆదేశించారు.

ఆందోళన

## భారత్‌కు అండర్‌వరల్డ్ గ్యాంగ్ స్టర్ పరారీ

కరుడుగట్టిన అండర్‌వరల్డ్ గ్యాంగ్‌స్టర్, డ్రగ్ లార్డ్ కంజిపాని ఇమ్రాన్, అలియాస్ మహ్మద్ ఇమ్రాన్ బెయిల్‌పై విడుదలైన తర్వాత భారతదేశానికి పారిపోవడంతో శ్రీలంక ప్రభుత్వం మంగళవారం దేశ నిఘా నెట్‌వర్క్‌పై ఆందోళన వ్యక్తం చేసింది.



## సెల్ వాడకమే కొంపముంచింది: రష్యా

న్యూ ఇయర్ సందర్భంగా ఉక్రెయిన్ దాడిలో మకివ్కాలో 89 మంది సైనికులు మరణించడంతో రష్యాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. గత ఏడాది ఫిబ్రవరి నుంచి ఉక్రెయిన్‌పై పెద్దయెత్తున రష్యా చేస్తున్న దాడుల నేపథ్యంలో రష్యాకు ఇంత పెద్ద ఎదురుదెబ్బ తగలడం ఇదే మొదటిసారి. న్యూ ఇయర్ సందర్భంగా సైనికులు సెల్‌ఫోన్‌లను ఉపయోగించడమే మాకివ్కాపై ఘోరమైన దాడికి కారణమని రష్యా ఆరోపించింది.

## గ్రామీణ ప్రాంతాలకు తరలివెళ్తే నజరానా

గ్రామీణ ప్రాంతాల్లోకి తరలివెళ్లేందుకు అంగీకరించిన కుటుంబాల్లోని ఒక్కొక్క బిడ్డకు మిలియన్ యెన్ అందించాలని జపాన్ ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాల్లో జనాభా తగ్గిపోవడం దేశంలో ఆందోళన కలిగిస్తోంది. అందుకే రద్దీగా ఉన్న నగరాలు, పట్టణాల నుంచి కుటుంబాలను తరలించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు గ్రామీణ ప్రాంతాలు వెళ్లే వారికి పారితోషకాలు ప్రకటిస్తున్నారు.



లాస్ ఏంజెల్స్ మాజీ మేయర్ ఎరిక్ గార్సెట్టిని భారతదేశానికి తన రాయబారిగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మంగళవారం నామినేట్ చేశారు. ఆయన్ని సెనేట్ ధ్రువీకరించవలసి ఉంది. భారత్‌లో అమెరికా రాయబారిగా కాలిఫోర్నియాకు చెందిన ఎరిక్ ఎం. గార్సెట్టిని నియమిస్తున్నట్లు వైట్ హౌస్ తెలిపింది.

శిక్ష

## అమెరికాలో లింగమార్పిడి వ్యక్తికి మరణశిక్ష

మిస్సౌరీలోని ఒక మహిళా ఖైదీకి మంగళవారం ప్రాణాంతక ఇంజెక్షన్ ద్వారా మరణశిక్ష అమలుచేశారు. లింగమార్పిడి వ్యక్తికి అమెరికాలో మరణశిక్ష అమలుచేయడం ఇదే మొదటిసారి. మిస్సౌరీ గవర్నర్ మైక్ పార్సన్ క్షమాపణ అభ్యర్థనను తిరస్కరించడంతో అంబర్ మెక్‌లాఫ్లిన్‌కు మరణశిక్ష అమలుచేశారు. పెంటోబార్బిటల్ అనే ఇంజక్షన్ చేసిన కొద్ది నిమిషాలకే ఆమె మరణించిందని ప్రకటించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

"నా కెరీర్‌లో నేను నటించిన తొలి తమిళ చిత్రం 'వారసుడు'. దర్శకుడు వంశీ కథ చెప్పగానే నచ్చి ఓకే చెప్పా. ఈ చిత్రంలో విజయ్‌కు నేను సోదరుడిగా నటించా. నా పాత్ర చాలా కీలకం."

– శ్రీకాంత్, నటుడు









**14** ▶ అల్లరి నరేశ్ నటించిన 'ఉగ్రం' సినిమా ఏప్రిల్ 14న థియేటర్లలోకి రానుంది. నరేశ్ యాక్షన్ థ్రిల్లర్ మూవీలో నటించడం ఇదే తొలిసారి.

## చిరుతో ఆ పాటలో అన్‌కంఫర్టబుల్‌గా ఫీలయ్యా : శ్రుతిహాసన్

చిరంజీవి నటించిన 'వాల్తేర్ వీరయ్య'లో శ్రుతిహాసన్ కథానాయికగా నటిస్తుండగా వీరిద్దరి కాంబినేషన్‌లో డిజైన్ చేసిన సాంగ్స్ ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగిస్తున్నాయి. ప్రత్యేకించి 'శ్రీదేవి' సాంగ్ పిక్చరైజేషన్ చాలా బాగుంది. కానీ షూటింగ్‌లో ఇబ్బంది పడినట్లు వెల్లడించింది. చిరంజీవి, శ్రుతిహాసన్‌పై డిజైన్ చేసిన 'శ్రీదేవి' సాంగ్ యూరప్‌లో చిత్రీకరించారు. మంచుతో కప్పబడిన ఈ లొకేషన్‌లో పాట చిత్రీకరణను నిజంగా ఆస్వాదించలేదని, ఆ టైమ్‌లో తన బ్యాడ్ ఎక్స్‌పీరియన్స్‌ను తాజాగా షేర్ చేసింది. ఇంక మరోసారి చీర ధరించి పాట చేయలేమోనని చెప్పింది. ఎందుకంటే ఫిజికల్‌గా చాలా అసౌకర్యాన్ని అనుభవించినట్లు వెల్లడించింది. కానీ అభిమానులు ఇలాంటి సాంగ్స్ కోరుకుంటారనే ఉద్దేశ్యంతోనే చేస్తున్నట్లు పేర్కొంది.

## రసాభాసగా తెలుగు చిత్ర నిర్మాతల మండలి సమావేశం

తెలుగు చిత్ర నిర్మాతల మండలి సమావేశం రసాభాసగా సాగింది. పదవీ కాలం ముగిసినప్పటికీ ఎన్నికలు నిర్వహించడం లేదని పలువురు సభ్యులు నిర్మాతల మండలి అధ్యక్షుడు సి.కల్యాణ్‌పై విమర్శలు చేశారు. ఎన్నికలు ఎందుకు జరపడం లేదని నిర్మాతల ప్రశ్నించారు. ఈ మొత్తం వ్యవహారాన్ని ఓ సభ్యుడు వీడియో చిత్రీకరిస్తుండగా సి.కల్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. దీంతో సి.కళ్యాణ్‌కి, నిర్మాతల మండలి సభ్యులకి మధ్య కొంత వాగ్వాదం జరిగింది. 'మీరొక పనికిరాని ప్రెసిడెంట్' అంటే, 'నువ్వొక పనికిరాని మెంబర్' అంటూ ఒకరిని ఒకరు దూషించుకున్నారు. మరి దీనిపై సినీపెద్దలు ఎవరైనా స్పందిస్తారా? లేదా? అనేది చూడాలి.



భారత్, శ్రీలంక మధ్య 2వ టీ20 మ్యాచ్ జనవరి 5న జరగనుంది.



## బరువెక్కిన హృదయాలతో పీలేకి కన్నీటి వీడ్కోలు

బ్రెజిల్‌కు చెందిన ఫుట్‌బాల్ దిగ్గజం పీలే అంత్యక్రియలు మంగళవారం పూర్తయ్యాయి. బరువెక్కిన హృదయాలతో కుటుంబ సభ్యులు పీలేకు కడసారి వీడ్కోలు పలికారు. అంతకు ముందు విలా బెల్మిరో స్టేడియంలో పీలే భౌతికకాయాన్ని వేలమంది అభిమానులు సందర్శించి నివాళులర్పించారు. బ్రెజిల్ దేశాధ్యక్షుడు లూయిస్ ఇనాసియో లులా.. పీలే మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. పీలే అంతిమయాత్రకు ప్రజలు వేలాదిగా వచ్చి, కన్నీటి వీడ్కోలు పలికారు.

### రేపటి మ్యాచ్‌లు

ఇండియా x శ్రీలంక

(సా.7.00 నుంచి)

# క్రికెట్ ఫ్యాన్స్‌కు ఈ ఏడాదంతా పండుగే



ఈ సంవత్సరం క్రికెట్‌కు చాలా ప్రత్యేకమైనది. 2023లో భారీ క్రికెట్ టోర్నీలు జరగనున్నాయి. 2023 వన్డే ప్రపంచకప్ నుంచి తొలిసారిగా జరగనున్న మహిళల ఐపీఎల్ కూడా ఇందులో ఉంది. మహిళల ఐపీఎల్‌ను బీసీసీఐ ఈ ఏడాది తొలిసారి నిర్వహించనుంది. 2023 వన్డే ప్రపంచకప్ ఈసారి భారత్‌లో జరగనుంది. ఈసారి ప్రపంచకప్ భారత్‌లోనే జరగనుంది. ఈ ప్రపంచకప్‌పై అభిమానులు చాలా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అంతకుముందు 2011 ప్రపంచకప్‌ను కూడా భారతదేశంలో నిర్వహించారు. ఆ సమయంలో మహేంద్ర సింగ్ ధోని సారథ్యంలో టీమిండియా టైటిల్‌ను గెలుచుకుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఈ ఏడాది జూన్‌లో జరగనుంది. ఈసారి భారత్-ఆస్ట్రేలియా మధ్య ఫైనల్ మ్యాచ్ జరగడం దాదాపు ఖాయం. అంతకుముందు సీజన్‌లో విరాట్ కోహ్లీ సారథ్యంలో న్యూజిలాండ్‌తో భారత జట్టు ఫైనల్ ఆడింది.

ఈ ఏడాది ఆసియా కప్ 2023 కూడా ఆడాల్సి ఉంది. ఈ ఏడాది ఆసియా కప్ వేదికపై ఎలాంటి స్పష్టత రాలేదు. ఈ టోర్నీ పాకిస్థాన్‌లో ఆడాలా లేక తటస్థ వేదికపైనా అనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఈ ఏడాది ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్ల మధ్య యాషెస్ ట్రోఫీ కూడా జరగనుంది. ఈసారి ఈ సిరీస్ ఇంగ్లండ్‌లో జరగనుంది. చివరిసారి ఆస్ట్రేలియాలో సిరీస్ నిర్వహించారు. గత సీజన్‌లో ఆస్ట్రేలియా తమ స్వదేశంలో ఇంగ్లండ్‌ను 4-0తో ఓడించింది. ఆఫ్రికాలో ఆడనున్న మహిళల టీ20 ప్రపంచకప్ ఫిబ్రవరి 10, 2023 నుంచి ప్రారంభమవుతుంది. టోర్నమెంట్ చివరి మ్యాచ్ ఫిబ్రవరి 26న జరుగుతుంది.

ఈ ఏడాది తొలిసారిగా మహిళల ఐపీఎల్‌ను బీసీసీఐ నిర్వహించనుంది. ఇది కాకుండా ప్రతి సంవత్సరం జరిగే ఐపీఎల్ కూడా 2023లో జరగనుంది.

40 వసంతాల తెలుగుదేశం

జీవో నెం 1 అప్రజాస్వామ్యకమైనది. ఈ జీవో ద్వారా సీఎం జగన్ ప్రతిపక్షాల కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలని చూస్తున్నారు. ఇటువంటి నియంత పోకడలు ఎల్లకాలం సాగవని జగన్ గ్రహించాలి.

- పల్లె రఘునాధరెడ్డి, మాజీ మంత్రి



# కుప్పంలో కుప్పిగంతులు చెల్లవు: లోకేష్

రాష్ట్రం ఏమైనా జగన్ సొంత జాగీరా అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రశ్నించారు. తన నియోజక వర్గమైన కుప్పంలో చంద్రబాబు నాయుడు పర్యటిస్తుంటే ఆంక్షలు విధించడం ఏమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు చంద్రబాబును అడ్డుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. బ్రిటీష్ చట్టానికి బూజు దులుపి అర్ధరాత్రి జీవో తెచ్చిన వైసీపీ ప్రభుత్వం కుప్పంపై ఏకంగా అప్రకటిత యుద్ధమే ప్రకటించిందని అన్నారు. జగన్ తన ప్రభుత్వం ఇచ్చిన జీవోలనే తెల్లరేసరికి ఉల్లంఘిస్తుంటారని, చట్టం మీకేమైనా చుట్టమని ప్రశ్నించారు. జగన్ తన కుతుంత్రాలన్నీ కుప్పంలో ప్రయోగిస్తున్నారని కుప్పంలో వైసీపీ కుప్పిగంతులు చెల్లవని లోకేష్ హెచ్చరించారు. చంద్రబాబు ప్రచార రథం స్వాధీనం చేసుకోవడం దుర్మార్గమని టువంటి చర్యల వల్ల చంద్రబాబుకు జనాదరణ పెరుగుతూనే ఉంటుందన్నారు.



# జగన్ రెడ్డి పదే పదే చెప్పే జడ్జీ కథ కాదు..ఆయన స్వగతమే!

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షనేతగా వున్నప్పుడు బహిరంగసభలలో ఓ జడ్జీ కథ చెప్పేవాడు. వాస్తవంగా ఇది ఓ హంతకుడి కథ. కానీ జడ్జి కథగా చెబుతారు. సీఎం అయ్యాక కూడా ఆరు నెలలకోసారి ఈ కథ చెబుతాడు. కథ ఏంటంటే జడ్జీకి బోనులో ముద్దాయి ఇలా మొరపెట్టుకుంటాడు. తల్లిదండ్రిలేని ఈ అభాగ్యుడిని కరుణించండి జడ్జీ గారూ అని.

ఈ ముద్దాయికి తల్లిదండ్రి లేరా? అని ప్రాసిక్యూషన్ వారిని జడ్జి ప్రశ్నిస్తారు. మిలార్డ్ ఈ ముద్దాయి అమ్మానాన్నలను అతి కిరాతకంగా చంపేశాడు. ఆ కేసు మీరు విచారిస్తున్నారు. అని వివరిస్తారు. అంటే తన తల్లితండ్రులను చంపేసినవాడు ఆ విషయాన్ని దాచి పెట్టి అమ్మానాన్నలు లేని అనాథని కరుణించాలని న్యాయమూర్తిని తప్పుదారి పట్టించి శిక్ష తప్పించుకోవాలని చూస్తాడు.

జగన్ ఈ కథ ఎంచుకోవడానికి కారణం..అది ఆయన జీవిత కథ. తాను చేసేవాటిని ఎదుటివాళ్లపై రుద్దడంలో జగన్ నాటకాలు ఏ రేంజులో వుంటాయో తెలుగునేలకు సుపరిచితం. తండ్రి హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోతే రిలయన్స్ వాళ్లు చంపేశారని వారి ఆస్తులన్నీ తగలబెట్టించేశారు. తన తండ్రిని చంద్రబాబు, సోనియా రిలయన్స్ వాళ్లతో కలిసి చంపేశారని ఆరోపించారు.

తండ్రి శవంతో సింపతీ కొట్టేసి సీఎం కావాలని సంతకాలు సేకరించారు. తండ్రి మరణవార్త తట్టుకోలేక వేలాది మంది చనిపోయారు. జగన్ ఇంట్లో వాళ్లలో ఒక్కరికి జలుబు కూడా చేయలేదు. కట్ చేస్తే అదే రిలయన్స్ వాళ్లకు జగన్ రాజ్యసభ సీటు కానుకగా ఇచ్చాడు.

తన తండ్రిని రిలయన్స్ వాళ్లు చంపారని చెప్పిన జగన్, వారికి రాజ్యసభ సీటు గిఫ్ట్ ఇచ్చారంటే..తండ్రిని చంపించింది తనయుడే అని అందరికీ డౌట్ వచ్చింది. తండ్రి చనిపోయాక తల్లి విజయలక్ష్మి తండ్రిలేని బిడ్డని మీకు అప్పగిస్తున్నాను అంటూ కన్నీటితో ఓటర్లను వేడుకుంది. ఇక్కడ జడ్జి పాత్రలో జనం ఉంటే.. బోనులో ముద్దాయి పాత్ర జగన్ ఉన్నారు.

బాబాయ్‌ని అత్యంత ఘోరంగా చంపేసి, చంద్రబాబు చంపేశారని నారాసుర రక్తచరిత్ర అంటూ తనది కాని సాక్షి పేపరులో రాయించారు. మా బాబాయ్‌ని ఘోరంగా చంపేశారంటూ ఓట్లు అడుక్కున్న ముద్దాయి జీవితమే జగన్ చెప్పే ఈ కథ అని జనాలకి ఇప్పటికి అర్థమైంది.

## సంక్షిప్తం

### వివక్ష

జగన్ చీకటి జీవో జారీ చేశారని సీపీఐ రాష్ట్రకార్యదర్శి విమర్శించారు. జగన్ టూర్‌కు అడ్డులేదు. కాని కుప్పంలో చంద్రబాబు టూర్‌ను అడ్డుకోవడం సిగ్గు చేటని అన్నారు.

### ఇక్కట్లు

4వ తేది వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు,రిటైర్ అయిన వారికి ఫించన్లు ఇంత వరకు పడలేదు. వేతనాలు, పెన్షన్ల కోసం రూ.5,500 కోట్లు అవసరం అవుతాయని అధికారులు చెప్పారు.

### ఆందోళన

ఎమ్మిగనూరు సోమప్ప కూడలిలో జీవో 1ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టిడిపి తో సహా వామపక్షాలు. ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు ధర్నా చేశాయి. జీవో ప్రతులను నాయకులు దగ్ధం చేశారు.

## నివేదన

ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసును సీబిఐకి అప్పగించాలని అతని తల్లిదండ్రులు హైకోర్టును కోరారు. కేసు విచారణలో ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు 3 నెలల్లో దర్యాప్తు పూర్తి చేసి చార్జీషీట్ వేయాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల తరుపున జడ శ్రవణ్‌కుమార్ వాదించారు.



LISTEN

గుంటూరులో తోపులాట సంఘటనలో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేస్తున్న దేగల ప్రభాకర్, కోవెలమూడి రవీంద్ర తదితరులు

అన్యాయం

# పర్యటనను అడ్డుకుంటారా : కొనకళ్ళ ఆగ్రహం



కుప్పంలో చంద్రబాబు నాయుడు పర్యటన అడ్డుకోవడం పిరికిపంద చర్య అని పార్లమెంట్ మాజీ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు రోడ్ షో లకు,సభలకు వస్తున్న ప్రజాదరణను చూసి భయపడి సభలు సమావేశాలు, రోడ్ షో లు నియంత్రిస్తూ చీకటి జి .ఓ లు ఇచ్చారని అన్నారు. చంద్రబాబు రోడ్ షో లకు వెళ్లే ప్రజలపై కేసులు నమోదు చేయడం అన్యాయం అన్నారు.

ఫిర్యాదు

# ఓట్ల తొలగింపుపై సీఈసీ అధికారి విచారణ

ఉరవకొండ నియోజకవర్గంలో టిడిపి ఓట్ల తొలగింపుపై కేంద్ర ఎన్నికల సంఘానికి పయ్యావుల కేశవ్ ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపేందుకు ఢిల్లీ నుంచి నేరుగా ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరి విచారణకు వస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బిఎల్ఓలను సస్పెండ్ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం అధికారి జిల్లా అధికారులతోను భేటి అవుతారు.

# ఏయ్ బిడ్డా! ఇది చంద్రబాబు అడ్డా!



## పోలీసులపై తిరగబడ్డ కుప్పం ప్రజలు

'మా ఎమ్మెల్యే వస్తుంటే ఎందుకు రానివ్వరు?' ఒక వృద్ధురాలి ప్రశ్న. 'మా ఎమ్మెల్యే వస్తుంటే ఆపటానికి నువ్వెవడివిరా?' ఒక మహిళ ఆగ్రహం. 'ఇది మా చంద్రబాబు అడ్డా. ఎవడాపుతాడో చూస్తాం. మేము వెళ్ళే తీరుతాం 'ఒక యువకుని ఆగ్రహం. ఇవీ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు బుధవారం కుప్పం పర్యటన సందర్భంగా పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ ప్రజలు వ్యక్తపరిచిన మనోభావాలు ఇవి.



చంద్రబాబు పర్యటన నేపథ్యంలో అడుగడుగునా పోలీసు ఆంక్షలు కొనసాగాయి. చంద్రబాబు తొలిరోజు పర్యటన జరపాల్సిన శాంతిపురం మండలాన్ని పోలీసులు పూర్తిగా తమ అధీనంలోకి తీసుకున్నారు. గడ్డూరు, ఎస్ గొల్లపల్లి గ్రామాల వద్ద హై టెన్షన్ వాతావరణం నెలకొంది. ఆయా గ్రామాల వద్ద పెద్ద ఎత్తున పోలీసు బలగాలు మోహరించాయి. అడుగడుగునా బ్యారికేడ్ లు ఏర్పాటు చేసి రాకపోకలు నిరోధించారు.

ఆంధ్ర - కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన నీలగిరిపల్లి వద్ద చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలోకి ప్రవేశించాల్సి వుంది. చంద్రబాబుకు అక్కడ ఘనస్వాగతం పలికి నియోజకవర్గంలోకి తోడ్కొని రావాలనే ఉద్దేశంతో ప్రజలు పెద్ద ఎత్తున తరలివెళ్లేందుకు సమాయత్తం అయ్యారు. దీంతో వారందరినీ పోలీసులు ఎక్కడికక్కడ నిరోధించే ప్రయత్నం చేశారు. పలుచోట్ల లాఠీ చార్జి చేశారు. దాదాపు 20 మందికి గాయాలయ్యాయి. వారిలో పలువురికి రక్తం చిందింది. కొంతమంది మహిళలు స్పృహతప్పి పడిపోయారు. అయితే వారంతా బెదిరి పారిపోకుండా తిరగబడటంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసు వలయాలను ఛేదించుకొని వారంతా ముందుకెళ్ళి ఉద్రిక్తతల నడుమ చంద్రబాబుకు స్వాగతం చెప్పారు.
















ప్రత్యేకం

చైతన్యరథం

https://www.telugudesam.org/



# ఆకాశంలో పెట్టుకోవాలా?

## సభ నిరాకరణ పట్ల పోలీసులపై చంద్రబాబు ఆగ్రహం

కుప్పం నియోజకవర్గంలోకి తాను రాకుండా ఆంక్షలు పెట్టడం ఏమిటని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మీటింగ్‌కు రోడ్డుపై కాకుండా ఆకాశంలో పెట్టుకోవాలా? అని ప్రశ్నించారు. ఈ చట్టం క్రింద తన రోడ్ షో నిలిపివేశారో పోలీసులు చెప్పాలని డిమాండ్ చేశారు. తాను ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఇదేవిధంగా అనుకుంటే జగన్ పాదయాత్ర చేయగలిగేవాడా? అని ప్రశ్నించారు. తన సభలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తుంటే అది జీర్ణించుకోలేక ఈవిధమైన సైకో పనులు చేస్తున్నారని విమర్శించారు.

చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నారన్నారు. మీరు నొక్కేది ప్రజలు, మీడియా గొంతు అనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి అని చంద్రబాబు హెచ్చరించారు. తాను హత్యా రాజకీయాలు, గూండా రాజకీయాలు చేయను. ప్రజలకోసమే రాజకీయాలు చేస్తా అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# చంద్రబాబుకు మహిళల మంగళహారతులు

## పాదయాత్రగా ప్రజలవద్దకు

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కుప్పం నియోజకవర్గం పెద్దూరు గ్రామంలో బుధవారం రాత్రి పాదయాత్ర జరిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. రోడ్ షోకు అనుమతించక పోవటంతో చంద్రబాబు వెనుదిరగకుండా పాదయాత్రగా ముందుకు సాగారు. దీంతో టిడిపి నాయకులు, కార్యకర్తలలో ఉత్సాహం వెల్లివిరిసింది. అధికార పార్టీ చేస్తున్న అకృత్యాలు గురించి ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. 45 ఏళ్లుగా తన వాహనాన్ని ఎవరూ ఆపలేదని చంద్రబాబు చెప్పారు. ఒకదశలో తన



ప్రచార వాహనాన్ని తీసుకువచ్చి ఇచ్చేవరకు కదిలేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. అనంతరం తన కోసం ఎదురుచూస్తున్న గ్రామస్తులను నిరుత్సాహ పరచకూడదని పాదయాత్రగా పెద్దూరు వెళ్లారు.














# సిఎం పని అయిపోయింది

ముఖ్యమంత్రి పని అయిపోయింది. ఇక గెలవడని, ఇంటికి వెళ్లటం ఖాయమని చంద్రబాబు చెప్పారు. తాను కుప్పంకు వస్తున్నట్టు ముందే చెప్పినా, పోలీసులు, సిఎం దయాదాక్షిణ్యాల మీద ఆధార పడేవిధంగా జీవో తెచ్చారని విమర్శించారు. తన సభలకు ప్రజలు తండోపతండాలుగా రావటానికి వారిలో చైతన్యం పెరగటమే కారణమని చెప్పారు. టీడీపి ఒక్కటే రాష్ట్రాన్ని కాపాడగలదు అని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నందువల్లే పెద్దఎత్తున వస్తున్నారన్నారు.